## చీఫ్‌విప్ దాస్యం వాహనం తనిఖీ



చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

హనుమకొండ సిటీ, నవంబర్ 15 : అసెంబ్లీ ఎన్నికల్లో డబ్బుల పంపిణీని అరికట్టేందుకు ములుగురోడ్డులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ వాహనాన్ని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. వినయ్‌భాస్కర్ వాహనం దిగి చెక్‌పోస్టు విధుల్లో ఉన్న సిబ్బందికి సహకరించారు.

# వెలుగు దివ్వెల తెలంగాణ

- తొమ్మిదిన్నరేళ్లుగా నిరంతర విద్యుత్ సరఫరా
- మస్తుగా ఉపాధి.. పేదల కుటుంబాల్లో వెలుగులు
- ఉమ్మడి రాష్ట్రంలో కరెంటు కష్టాలు వర్ణనాతీతం
- చిరు వ్యాపారుల ఆర్థిక స్థితి విచ్ఛిన్నం
- అప్పుడు కరెంటు ఉంటే వార్త.. ఇప్పుడు కరెంటు పోతే వార్త
- సొంత రాష్ట్రంలో విద్యుత్ కష్టాలు తీర్చిన సీఎం కేసీఆర్

వరంగల్, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : అప్పుడెట్లుండె తెలంగాణ... ఇప్పుడెట్లయింది తెలంగాణ. తెలంగాణ ఏర్పాటు కాకముందు.. బీఆర్‌ఎస్ పాలనలో తొమ్మిదిన్నరేండ్లలో సొంత రాష్ట్రం ఎలా మారిందనే చర్చ అంతటా జరుగుతున్నది. జనం ఎక్కువగా మాట్లాడుకునేది మాత్రం కరెంటు గురించే. తెలంగాణ ఏర్పడక ముందు కరెంటు సరఫరా అధ్వానంగా ఉండేది. ఊర్లలో రోజుకు నాలుగు గంటల కరెంటు ఇస్తేనే ఎక్కువ. అదీ పొద్దున రెండు గంటలు, రాత్రి రెండు గంటలు. ఇండ్లల్లోనూ ఇదే తీరుగా ఉండేది. కానీ ఇప్పుడు నిత్యం కరెంటు సరఫరా అవుతున్నది. వ్యవసాయానికి సైతం 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్నది. నిర్వహణ లోపాలు, ప్రణాళిక లేమితో దేశంలోని అత్యధిక రాష్ట్రాలు ఇప్పుడు కరెంటు కోసం ఇబ్బంది పడుతున్నాయి. రోజులో సగం పూట కూడా కరెంటు సరఫరా చేయలేని పరిస్థితిలో చాలా రాష్ట్రాలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్కా ప్రణాళికతో వ్యవహరించడంతో కరెంటు కష్టాలు లేకుండా పోయాయి. ఉమ్మడి రాష్ట్రంలో నగరాలు, పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాల వారీగా నాలుగు, ఆరు, ఎనిమిది, పన్నెండు గంటల వరకు అధికారికంగా కోతలు ఉండేవి. లోడ్ ఎక్కువైందని, నిర్వహణ పనుల కారణాలతో విధించే కరెంటు కోతలు దీనికి అదనం. పరిశ్రమలు, దుకాణాలు, వ్యాపారాలు, సేవల రంగాలపై ఈ కోతల ప్రభావం ఎక్కువగా ఉండేది. ఉపాధి దొరక్క ఈ రంగంపై ఆధారపడిన వారు ఇబ్బంది పడేవారు. ఇన్వర్టర్లు, జనరేటర్లు అమ్మే వాళ్లకు తప్ప అన్ని రంగాల వారికి ఉపాధి పరంగా అవస్తలు ఉండేవి. హాస్పిటళ్లకూ కరెంటు సరఫరా నిలిచిపోయేది. ఆపరేషన్లు, ఇతర వైద్య సేవలకు అంతరాయం ఏర్పడేది. హాస్పిటళ్లలో నిరంతరం వైద్య సేవలు అందించాలంటే జనరేటర్లే గతి అయ్యేది. మెడికల్ ల్యాబ్‌లలోనూ ఇదే తీరు ఉండేది. తెలంగాణ ఏర్పడిన తర్వాత కరెంటు రంగం మొత్తం మారిపోయింది. 24 గంటల కరెంటు సరఫరాతో అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధ్యమైంది. ఆస్పత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయి. హాస్పిటళ్లకు నిర్వహణ భారం తగ్గింది. రోగులకు కొంత ఊరట కలుగుతున్నది. నిరంతర కరెంటు సరఫరాతో ప్రభుత్వ హాస్పిటళ్ల వైద్య సేవల్లో గొప్ప మార్పు వచ్చింది.

కరెంటు సరఫరాతో వచ్చిన మార్పులతో వ్యాపార, వాణిజ్యరంగంలో సుస్థిరత ఏర్పడింది. ఉమ్మడి రాష్ట్రంలో పగటిపూట కరెంటు అసలే ఉండేదికాదు. దుకాణాలు, వాణిజ్య కార్యకలాపాల నిర్వాహకులు గిరాకీ ఉంటుందో లేదో అనే ఆందోళనతో ఉండేవారు. కరెంటు లేని సమయంలో తక్కువ గిరాకీ ఉండేది. జనరేటర్ల కోసం ఎక్కువ ఖర్చు చేయాల్సి వచ్చేది. ఈ ఖర్చును తగ్గించేందుకు యజమానులు తక్కువ మందితోనే వాణిజ్య కార్యకలాపాలు కొనసాగించేవారు. దీంతో ఉపాధి పరంగా ఇబ్బందులు ఉండేవి. ఇప్పుడు నిరంతరం కరెంటు సరఫరాతో జనరేటర్ల ఖర్చు తప్పింది. దుకాణాలు తెరిచి ఉంచే సమయం పెరిగింది. వాణిజ్యం ఎక్కువగా సాగుతున్నది. దుకాణాల్లో పని చేసే వారి సంఖ్య పెరుగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం నిరంతరంగా కరెంటు సరఫరా చేస్తుండడంతో ఉపాధిపరంగా, వాణిజ్యపరంగా వృద్ధి నమోదవుతున్నది. అందుకే ఇప్పుడు అందరూ అనేది ఒక్కటే. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో ఎంతో మారింది. అన్ని రంగాల్లో వినూత్న మార్పులు వచ్చాయి. ఉమ్మడి రాష్ట్రంలో కరెంటు ఉంటే గొప్ప అన్నట్లుగా ఉండేది. ఇప్పుడు కరెంటు పోతేనే దాని గురించి మాట్లాడుకునే పరిస్థితి వచ్చింది.

జిల్లాల వారీగా కమర్షియల్ కనెక్షన్లు..

| | |
|---|---|
| హనుమకొండ | 40,584 |
| వరంగల్ | 39,229 |
| మహబూబాబాద్ | 19,156 |
| జనగామ | 16,744 |
| జయశంకర్ భూపాలపల్లి–ములుగు | 16,727 |

## ప్రమాదవశాత్తు యువకుడి మృతి

గీసుగొండ, నవంబర్ 15 : ప్రమాదవశాత్తు యువకుడు మృతిచెందిన ఘటన మండలంలోని మొగిలిచెర్ల గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సీఐ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం అక్కంపేటకు చెందిన ఎరుకల అశోక్ (36) వరంగల్‌లోని ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపులో డిజైనర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 14న షాపునకు వెళ్లి రాత్రి 9గంటల ప్రాంతంలో ఇంటికి వస్తుండగా మొగిలిచెర్ల శివారులో ద్విచక్రవాహనం అదుపు తప్పి రోడ్డు పక్కనున్న కందకంలో పడడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. తండ్రి సాంబయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఫౌండర్ మృతి



ధనంజయరావు(ఫైల్)

హనునుకొండ చౌరస్తా, నవంబర్ 15 : ఉమ్మడి వరంగల్ జిల్లా ఫొటో, వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫౌండర్, మాజీ అధ్యక్షుడు కేవీ ధనంజయరావు అనారోగ్యంతో మృతి చెందారు. 1976లో అప్పటి వరంగల్ కలెక్టర్ సమరజిత్‌రే చేతుల మీదుగా జిల్లా సంఘం స్థాపించి ఫొటోగ్రాఫర్ల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేశారు. ఫొటోగ్రఫీలో నూతన టెక్నాలజీలపై వర్క్‌షాప్‌లు నిర్వహించేవారు. ధనంజయరావు ఆధ్వర్యంలో ఖమ్మం, కరీంనగర్, నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల సంఘాలను ఏర్పాటు చేశారు. కాగా, ఆయన కుటుంబానికి అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు లింగమూర్తి సంతాపం తెలిపారు. అసోసియేషన్ తరపున రూ.60 వేలు అందజేశారు.

## తొమ్మిదిన్నర కిలోల ఎండు గంజాయి పట్టివేత

చెన్నారావుపేట, నవంబర్ 15 : నెక్కొండ మండలంలోని అమీన్‌పేటలో రూ.2,37,500 విలువైన తొమ్మిదిన్నర కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ హతీరాం, చెన్నారావుపేట ఎస్సై తోట మహేందర్ బుధవారం తెలిపారు. బీహార్‌కు చెందిన సత్యేంద్ర నెక్కొండ నుంచి నర్సంపేట వైపు ఎండు గంజాయిని తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. విశాఖపట్నంలో ఎండు గంజాయి కొనుగోలు చేసి బీహార్‌లో సత్యేంద్ర విక్రయిస్తున్నాడన్నారు. నెక్కొండ రైల్వే స్టేషన్‌లో దిగి వరంగల్‌కు వెళ్తున్న క్రమంలో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 26 మందికి జరిమానా

సుబేదారి, నవంబర్ 15 : డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 26మందికి రూ.37,400 జరిమానా విధించినట్లు హనుమకొండ ట్రాఫిక్ సీఐ సీతారెడ్డి తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన నలుగురికి రూ.5700 జరిమానా విధించినట్లు చెప్పారు.

## జేఎన్‌ఎస్‌లో స్వీప్ కప్ క్రికెట్ టోర్నమెంట్

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 15 : యువతకు ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు హనుమకొండలోని జేఎన్‌ఎస్‌లో ఈ నెల 17,18,19 తేదీల్లో స్వీప్ కప్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని హనుమకొండ జిల్లా ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా తెలిపారు. బుధవారం జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యువ ఓటర్లు ఈ క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొనాలని కోరారు. పోటీల్లో పాల్గొనేవారు క్రికెట్ కోచ్ మమ్మద్ అఫ్జల్‌ను 90100 02889 నంబర్‌లో సంప్రదించాలని కోరారు. ఇండోర్ స్టేడియంలో 16న సాయంత్రం 4 గంటల్లోపు పేర్లు నమోదు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి, పరిశ్రమల శాఖ జీఎం హరి ప్రసాద్, డీవైఎస్‌వో గుగులోత్ అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు గడువు ఈ నెల 30

హనుమకొండ సిటీ, నవంబర్ 15 : తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్)లో టెన్త్, ఇంటర్ ప్రవేశాల కోసం ఈ నెల 16 వరకు ఉన్న గడువును 30 వరకు పొడిగించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి అబ్దుల్ హై, ఓపెన్ స్కూల్ ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ మురాల శంకర్‌రావు తెలిపారు. దూరవిద్యా విధానంలో పది, ఇంటర్‌లో చేయాలనుకునే అభ్యర్థులు అధ్యయన కేంద్రాల్లో ప్రవేశాలు పొందాలన్నారు. పూర్తి వివరాలకు www.telanganaopenschool.org వెబ్‌సైట్‌లో సంప్రదించాలని కోరారు.

## నవ జాత శిశువుల సంరక్షణ వారోత్సవాలు షురూ

వరంగల్, నవంబర్ 15 : నవ జాత శిశువుల వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. బుధవారం హనుమకొండ ప్రసూతి దవాఖానలో గర్భిణులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ యాకూబ్‌పాషా మాట్లాడుతూ.. పుట్టిన రోజు నుంచి 42 రోజుల వరకు శిశువును జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ప్రసూతి దవాఖాన పిల్లల వైద్యురాలు మానస మాట్లాడుతూ.. పుట్టిన ప్రతి శిశువుకు కచ్చితంగా ముర్రుపాలు పట్టించాలన్నారు. కార్యక్రమంలో పట్టణ కుటుంబ సంక్షేమ కేంద్ర వైద్య అధికారి డాక్టర్ తేజస్విని, జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్‌రెడ్డి, హెచ్‌ఈఈవో చంద్రశేఖర్, సీహెచ్‌వో మాధవరెడ్డి, పీహెచ్‌ఎన్ భాగ్యలక్ష్మి, సూపర్‌వైజర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పెట్రోకార్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి : సీపీ




పెట్రోకార్ సిబ్బంది సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సీపీ

సుబేదారి, నవంబర్ 15 : ఎన్నికల విధి నిర్వహణలో పెట్రోకార్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా సూచించారు. హనుమకొండలోని వరంగల్ పోలీసు కమిషనరేట్‌లో బుధవారం పెట్రోకార్ నిర్వహిస్తున్న సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. శాంతిభద్రతల నిర్వహణలో పెట్రోకార్ సిబ్బంది విధులు చాలా కీలకమన్నారు. విధి నిర్వహణ సమయంలో మొబైల్ వినియోగాన్ని తగ్గించాలని, అవసరమైన వస్తువులతో పాటు ప్రథమ చికిత్స బాక్స్‌ను వాహనంలో ఉంచుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలోనే వరంగల్ పోలీసు కమిషనరేట్ పెట్రో కార్ సిబ్బందికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. డీసీపీ సురేశ్‌కుమార్, ఏసీపీలు జితేందర్‌రెడ్డి, రమేశ్‌కుమార్, జనార్దన్‌రెడ్డి, సురేందర్, ఆర్‌ఐ శ్రీధర్ పాల్గొన్నారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★Need an Accountant (1-2 years Experience) and Pharmacist (0-2years) for reputed Hospital in Hanamkonda. Cont: 7337222096.
NTW-322861

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

★ మీరు మీ గ్రామంలో 10th , ఇంటర్, డిగ్రీ, చదివి ఖాళీగా ఉన్నారా? ఈ అవకాశం మీసోసం. సంప్రదించండి।। సెల్: 6281277956
NTK-322140

వెంటనే కావలెను

★హోమ్ కేర్ ప్రోడక్ట్ (Home Care Products) మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ యువకులు కావలెను. సంప్రదిచండి సెల్: 8341679680.
NTW-315346

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

CHANGE OF NAME

I, GUNDETI RAJAIAH, S/o. KOMURAIAH (New Name), previously called GUNDETI RAJAIAH KOMURAIAH, S/o. KOMURAIAH (Old Name), and R/o. H.No. 7-23/3, Mulkanoor (Vill.), Bhemadevarapally (Mdl.), Hanumakonda Dist., T.S., India. and solemnly declare.

VEHICLE FOR SALE

★AP01Y-5923 Raju Vallepu AMW 2518 FBT-T 2012, Auction Date Place: 16-11-2023, Venue: SHRIRAM AUTOMALL INDIA LTD, Vijayawada, Cont: SHRIRAM FINANCE LIMITED, D.No. 24-7-29, 1st Floor, Fathima Complex, Kazipet, Cell: 9989809938, 9989313186.
NTW-00

CHANGE OF NAME

★I, SHAUKAT REHANA, W/o. MOHAMMED RAFIUDDIN, R/o. H.No. 14-2-74, Mandi Bazar, Warangal, Warangal, T.S.- 506002, India. have Changed my name to SHOUKATH REHANA and solemnly declare.
NTW-00

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA
9182777563
9182777618
9182777213

WARANAGAL
9182777556
9182777557
9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565